వయనాడ్‌ బాధితులను ఆదుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఐటీ ఉద్యోగులు

మన్సూరాబాద్‌: కేరళ వయనాడ్‌ వరద బాధితులకు మద్దతుగా 24హెచ్‌ఆర్‌7 కామర్స్‌ ప్రైవేటు లిమిటెడ్‌ (ఐటీ అండ్‌ కామర్స్‌ వింగ్‌) ఉద్యోగులు శనివారం మన్సూరాబాద్‌ చౌరస్తా నుంచి కామినేని చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంపెనీ సీఈఓ చిప్పలపల్లి మధు, బీజేపీ ఓబీసీ మోర్చా నేత చింతల సురేందర్‌యాదవ్‌, శ్రీసాయినగర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోచబోయిన గణేష్‌యాదవ్‌ హాజరై మాట్లాడారు. వయనాడ్‌ ఘటన దురదృష్టకరమని, వరద బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఐటీ వింగ్‌ అధ్యక్షుడు వినయ్‌కుమార్‌, మన్నన్‌ హుస్సేన్‌, డాక్టర్‌ లేఖక్‌ ఉప్పల, చార్టర్‌ అకౌంటెంట్‌ శరత్‌రెడ్డి, రమేష్‌ పాల్గొన్నారు.

అలరిస్తున్న నాటికలు



వనస్థలిపురం: తెలంగాణ రాష్ట్ర రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య ఆధ్వర్యంలో వనస్థలిపురం ఎన్జీవోస్‌ కాలనీలోని చంద్రకళా వేదికపై నిర్వహిస్తున్న నవమ ఆహ్వాన పౌరాణిక పద్యనాటిక పోటీలు అలరిస్తున్నాయి. రెండో రోజు శుక్రవారం రాత్రి పటాన్‌చెరుకు చెందిన టీబీఆర్‌ ఆర్ట్స్‌ వారు స్వామి అయ్యప్ప, జడ్చర్లకు చెందిన నవజ్యోతి కళామండలి వారు మైరావణ నాటికలను ప్రదర్శించి మైమరిపించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య కన్వీనర్‌ వి.వి.సుబ్బారావు, అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు, బాబూరావు, సోమయాజులు, అచ్యుత రామయ్య, సూర్యనారాయణ, జైపాల్‌రెడ్డి, బుగ్గయ్య పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతుకు వినతి



హేమంత్‌ కేశవ్‌ పాటిల్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్‌

నాగోలు: కొత్తపేట డివిజన్‌లో వివిధ కాలనీలో భూగర్భ డ్రైనేజీ లైన్‌ కోసం రహదారులను తవ్వి పనులు పూర్తయిన తర్వాత మరమ్మతులు చేయడం లేదని వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని కొత్తపేట డివిజన్‌ కార్పొరేటర్‌ పవన్‌కుమార్‌ శనివారం ఎల్‌బీనగర్‌ జోనల్‌ కమిషనర్‌ హేమంత్‌ కేశవ్‌ పాటిల్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. డివిజన్‌ పరిధిలోని మారుతినగర్‌, న్యూ మారుతినగర్‌, గౌడ్‌కాలనీ, భరత్‌నగర్‌, కొత్తపేట బస్తీ, సత్యనగర్‌ కాలనీలలో భూగర్భ డ్రైనేజీ లైన్ల కోసం రహదారులను తవ్వి వదిలేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు.

శుభాకాంక్షలు



కోదండరామ్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న రంగారెడ్డి

మన్సూరాబాద్‌: శాసనమండలి సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్‌ కోదండరామ్‌ను శనివారం జనసమితి ఎల్‌బీనగర్‌ ఇన్‌చార్జి కేవీ రంగారెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్‌, రవి, మాణిక్‌రెడ్డి, శేఖర్‌యాదవ్‌, నారాయణరావు యాదయ్య, మధుసూదన్‌ పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

మన్సూరాబాద్‌: విజయవాడ జాతీయ రహదారి చింతలకుంటలోని సరస్వతినగర్‌ కాలనీ కమాన్‌ వద్ద రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలను శనివారం సర్కిల్‌ టౌన్‌ ప్లానింగ్‌ ఏసీపీ పావనీ ఆధ్వర్యంలో తొలగించారు. రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాలనీవాసుల ఫిర్యాదు మేరకు అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధర్మారావు మాట్లాడుతూ.. రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, అంతేకాక ట్రాఫిక్‌ జామ్‌ ఏర్పడుతుందన్నారు.

పీఆర్సీ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా



వీరయ్య

చాదర్‌ఘాట్‌: గత 15 ఏళ్లుగా వికలాంగుల సహకార సంస్థ ఉద్యోగులు పీఆర్సీలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్‌ ఎం.వీరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 2008, 2015, 2020 మూడు పీఆర్‌సీలు ఇవ్వడంలో జాప్యం చేసిందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. అదే విధంగా మలక్‌పేట ప్రధాన కార్యాలయంలో సిబ్బంది కొరత ఉందని తాత్కాలికంగా సిబ్బందిని ఏర్పాటు చేసి దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా చూస్తానన్నారు.

శానిటైజర్‌ తాగి ఆత్మహత్యాయత్నం

హయత్‌నగర్‌: సమయానికి జీతాలు రాకపోవడం, ఆర్థిక కారణాలతో మదర్‌ డెయిరీలో పని చేస్తున్న ఓ కార్మికుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. హయత్‌నగర్‌లోని శారదానగర్‌లో నివసించే పి.వి.జి శివ కుమార్‌ మదర్‌ డెయిరీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. కొంత కాలంగా ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నడు. శనివారం ఎండీతో ఫోన్‌లో మాట్లాడుతూ తాను చనిపోతున్నాని నా ఉద్యోగం తన భార్యకు ఇవ్వాలని చెబుతూ శానిటైజర్‌ తాగాడు. అప్రమత్తమైన తోటి సిబ్బంది వెంటనే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిక్షించిన వైద్యులు ఎలాంటి ప్రమాదం లేదన్నారు.

నిరసనల హోరు..రోగులు బేజారు

- కోల్‌కతా ఘటనపై ర్యాలీలు, ధర్నాలు
- నిందితులను శిక్షించాలని డిమాండ్‌

కోలకతా మెడికల్‌ కళాశాలలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తూ ఎల్‌బీనగర్‌, మలక్‌పేట నియోజకవర్గాల్లో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, సిబ్బంది విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. గంటపాటు వైద్యులు ఏరియా ఆసుపత్రి, వెల్‌నెస్‌ సెంటర్‌లో విధులు బహిష్కరించడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట ఏరియా ఆసుపత్రిలో ఓపీ సేవలు నిలిపివేసి వైద్యులు, సిబ్బంది నిరసన తెలపడంతో ఓపీ కోసం వచ్చిన వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో చేసేదేమీ లేక ఇంటి బాట పట్టారు. కొన్ని ప్రాంతాల్లో పశ్చిమ బెంగాల్‌ ముఖ్యమంత్రి మమత బెనర్జీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

– ఎల్‌బీనగర్‌, మలక్‌పేట జోన్ల బృందం



వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో నిరసన తెలుపుతున్న వైద్యులు



కొత్తపేట ఓజోన్‌ ఆసుపత్రి వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులు, సిబ్బంది



నిరసన తెలుపుతున్న యశోద హాస్పిటల్‌ సిబ్బంది



దిల్‌సుఖ్‌నగర్‌లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు





వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో ఓపీ సేవలు బంద్‌తో ఇబ్బందులు పడుతున్న రోగులు



వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో ఓపీ వద్ద బారులుతీరిన రోగులు



కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న శ్రీనివాస ఆసుపత్రి వైద్య సిబ్బంది



మినీ ట్యాంక్‌ బండ్‌పై కొవ్వొత్తుల ర్యాలీలో రాజశేఖర్‌రెడ్డి, ప్రేమ్‌ మహేశ్వర్‌రెడ్డి



పశ్చిమ బెంగాల్‌ సీఎం దిష్టి బొమ్మ దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

గుడ్డుతో రోగనిరోధక శక్తి పెంపు



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న అతిథులు

వనస్థలిపురం: గుడ్డు తినడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చని, ఆహారంలో గుడ్లకు ప్రత్యేక స్థానం ఇవ్వొచ్చని ఏఐజీ ఆసుపత్రి ఆహార శాస్త్రవేత్త, డా.పీవీ.సత్యనారాయణ అన్నారు. నేషనల్‌ ఎగ్‌ కోఆర్డినేషన్‌ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వనస్థలిపురంలోని కినారా గ్రాండ్‌ కాన్ఫరెన్స్‌హాల్లో నిర్వహించిన గుడ్డుపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మెదడు ఎదుగుదల, చిన్నపిల్లల పెరుగుదలకు కావాల్సిన పోషకాలు గుడ్డులో మెండుగా ఉంటాయన్నారు. కీటో డైట్‌ గురు నీలకంఠ దుర్గాప్రసాద్‌ మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాలుగా రోజు 6, 8, 10 గుడ్లు, కొబ్బరినూనెతో కీటో డైట్‌ చేస్తూ ఆరోగ్యంగా ఉన్నానని అన్నారు. డివిజన్‌ ఆఫ్‌ పబ్లిక్‌ హెల్త్‌ సైంటిస్ట్‌, ఎండీ డా.ఎస్‌.అరులప్ప మాట్లాడుతూ.. గుడ్లలో ఒమేగా 3 మంచి కొవ్వు పదార్థాలు ఉన్నందున కొలెస్ట్రాల్‌కు భయపడాల్సిన అవసరం లేదని, 6 నెలల వయస్సు పిల్లల నుంచి 60 ఏళ్ల వయస్సు పైబడిన వారు రోజు గుడ్లను భేషుగ్గా తినవచ్చన్నారు. అనంతరం నవంబర్‌లో జరిగే ఫౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్‌–2024కు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అవేర్‌ గ్లోబల్‌ ఆసుపత్రి సీనియర్‌ కార్డియాలజిస్ట్‌ డా.మలిందర్‌ స్వామి, యశోద ఆసుపత్రి డైటీషియన్‌ సుజాత, డా.భరత్‌, డా.జానకీ శ్రీనాథ్‌, డా.జయసూర్య, తెలంగాణ పౌల్ట్రీ అసోసియేషన్‌ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర హెచరీస్‌ జీఎం ఆనంద్‌ పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్‌ జయంతి



మన్సూరాబాద్‌: సర్దార్‌ సర్వాయి పాపన్నగౌడ్‌ జయంతి వేడుకలను అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉత్సవాల కమిటీ రాష్ట్ర కన్వీనర్‌ కూరెళ్ల వేములయ్యగౌడ్‌ ఆధ్వర్యంలో శనివారం చింతలకుంటలోని ప్రలవి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్‌ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌ కొప్పుల నర్సింహారెడ్డి, పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్‌, దుర్గయ్యగౌడ్‌, అనిల్‌కుమార్‌, రఘురామ్‌నేత, ప్రసాద్‌గౌడ్‌, అంబాల మల్లేష్‌గౌడ్‌, పాతూరి శ్రీధర్‌గౌడ్‌, క్రాంతిగౌడ్‌, రాము పాల్గొన్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోరు.. మురుగులోనే రాకపోకలు!





మ్యాన్‌హోళ్లను సరిగ్గా శుభ్రం చేయకపోవడంతో డివిజన్‌ పరిధిలోని పలు కాలనీలలో డ్రైనేజీలు పొంగుతూ రోడ్లపై మురుగు ఏరులై పారుతోంది. మన్సూరాబాద్‌ డివిజన్‌ కాస్మోపాలిటన్‌కాలనీలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ పొంగుతున్నా పట్టించుకునే నాథుడే లేడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగులో నుంచే కాలనీవాసులు రాకపోకలు సాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు. - మన్సూరాబాద్‌

27న గ్యారేజీ, గోదాం నిర్వహణకు వేలం

దిల్‌సుఖ్‌నగర్‌: ఆర్‌కేపురం డివిజన్‌ ఎన్టీఆర్‌నగర్‌లోని ఖిల్లా మైసమ్మ దేవాలయ వెనుక భాగంలో ఉన్న ఆలయ స్థలాన్ని మోటారు, గ్యారేజీ, గోదాం నిర్వహణకు ఈ నెల 27న వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మురళీకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు 1000 చ.గజాల ఖాళీ స్థలంలో ఈ ఏడాది సెప్టెంబర్‌ 1 నుంచి మూడేళ్ల కాల పరిమితికి వ్యాపారం నిర్వహించుకోవడానికి లీజుకు ఇవ్వడానికి వేలం వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

శానిటేషన్‌ డిప్యూటీ ఇంజినీర్ల బదిలీలు

ఎల్‌బీనగర్‌:ఎల్‌బీనగర్‌ మూడు సర్కిళ్ల పరిధిలో శానిటేషన్‌ విభాగంలో పనిచేస్తున్న డిప్యూటీ ఇంజినీర్లను శనివారం జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ బదిలీలు చేశారు.ఎల్‌బీనగర్‌ సర్కిల్‌–3లో పనిచేసిన లావణ్యను కాప్రా సర్కిల్‌కు బదిలీ చేయగా, ఆమె స్థానంలో ఎల్‌బీనగర్‌ సర్కిల్‌–5లో పనిచేసిన నిలీమాను నియమించారు. సర్కిల్‌–4లో పనిచేసిన వెంకటేశ్‌ సికింద్రాబాద్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో శేరిలింగంపల్లిలో పనిచేసిన ఏఎంహెచ్‌ఓ డాక్టర్‌ నగేష్‌ను నియమించారు.సర్కిల్‌ 5లో పనిచేసిన నిలీమా స్థానంలో ఉప్పల్‌ సర్కిల్‌లో పని చేసిన చందనను బదిలీ చేశారు.

యూపీహెచ్‌సీ సందర్శన



వైద్యులతో మాట్లాడుతున్న కార్పొరేటర్‌

మలక్‌పేట: శాలివాహననగర్‌ అర్బన్‌ ప్రైమరీ హెల్త్‌ సెంటర్‌(యూపీహెచ్‌సీ)లో వసతుల కల్పనకు కృషి చేస్తానని మూసారంబాగ్‌ కార్పొరేటర్‌ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆమె స్థానిక ఆసుపత్రిని సందర్శించి వైద్యులతో మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులు క్రమం తప్పకుండా ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. కార్పొరేటర్‌ వెంట డాక్టర్‌ తరుణ్‌, ఆసుపత్రి సిబ్బంది మధు, ఏడు కొండలు, నరేందర్‌, అపర్ణ, ఎస్‌ఎఫ్‌ఏ ముజీబ్‌ ఉన్నారు.

పేకాట ఆడుతున్న 8 మంది అరెస్ట్‌

చంచల్‌గూడ: పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పలువురిని అరెస్టు చేసిన ఘటన మాదన్నపేట పోలీసు స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. ఛావునిలోని ఆర్‌ఆర్‌ రెసిడెన్సీలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్‌ శ్రీనివాస్‌ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా ఇంటి యజమానితో పాటు ఏడుగురు పట్టుబడ్డారు. వారి వద్ద రూ. 5 వేల నగదు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

తిరుగులేని సంస్థగా భారతి సిమెంట్‌



ప్రమాద భీమా బాండ్లను అందజేస్తున్న మహ్మద్‌ సాహెర్‌

హస్తినాపురం: సిమెంట్‌ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదుగుతున్న భారతి సిమెంట్‌ అల్ట్రా ఫస్ట్‌ పేరుతో ఫాస్ట్‌ సెట్టింగ్‌ సిమెంట్‌ 5 స్టార్‌ గ్రేడ్‌ తెలంగాణలో విడుదల చేసిందని ఆ సంస్థ టెక్నికల్‌ ఇంజినీర్‌ మహ్మద్‌ సాహెర్‌ తెలిపారు. హనుమాన్‌నగర్‌కాలనీలోని శ్రీరామస్టీల్‌ ట్రేడర్‌ డీలర్‌ షాపులో ఏర్పాటు చేసిన తాపీ మేస్త్రీల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మార్కెట్లో లభించే ఇతర సిమెంట్‌తో పోలిస్తే నిర్మాణ ప్రక్రియ చాలా వేగవంతంగా పూర్తవుతుందన్నారు. అల్ట్రాఫస్ట్‌ ముఖ్యంగా స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జీలు, రహదారుల నిర్మాణానికి ఎంతగానో ఉపయోగకరమని, వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందజేస్తామని స్లాబ్‌, కాంక్రీట్‌ సమయంలో నిపుణులైన భారతి సిమెంట్‌ ఇంజినీర్లు సైట్‌ వద్దకే వచ్చి సహాయ పడతారని వెల్లడించారు. అనంతరం తాపీ మేస్త్రీలకు రూ. లక్ష ప్రమాద భీమా బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు రాంరెడ్డి, కృష్ణారెడ్డి, మార్కెటింగ్‌ డిప్యూటీ మేనేజర్‌ రామకృష్ణ, టెక్నికల్‌ ఆఫీసర్‌ బద్రీ పాల్గొన్నారు.

బీసీలను మోసం చేస్తున్న రాజకీయ పార్టీలు

జస్టిస్‌ చంద్రకుమార్‌



సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న బీసీ సంఘాల నేతలు

మన్సూరాబాద్‌: రాష్ట్రంలో బీసీలను అన్ని రాజకీయ పార్టీలు గతంలో మోసం చేశాయని, కాంగ్రెస్‌ పార్టీ కూడా మోసం చేస్తే సహించేది లేదని జస్టిస్‌ చంద్రకుమార్‌ హెచ్చరించారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలుచేయాలని కోరుతూ సోషల్‌ జస్టిస్‌ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద శనివారం చేపట్టిన బీసీల సత్యాగ్రహ దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలు తమ చరిత్ర తెలుసుకుని నాగరికతకు మూలాలైన తమ రాజ్యాలను స్థాపించుకోవాలన్నారు. బహుజన సాంస్కృతిక సేనాని కదిరే కృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కులగణన చేయటం లేదని చేస్తే ప్రభుత్వం కూలిపోతుందనే భయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నా శ్రీకాంత్‌, బత్తుల సిద్దేశ్వరులు, రాజారాంయాదవ్‌, శ్యాంసుందర్‌గౌడ్‌, కాసాని శ్రీనివాస్‌, అవ్వారు వేణుకుమార్‌, కేవిగౌడ్‌, నక్క యదీశ్వర్‌, బొంగు ప్రసాద్‌గౌడ్‌, కొండల్‌గౌడ్‌, రాయబండి పాండురంగాచారి, రోజానేత, దుర్గయ్యగౌడ్‌, నీల వెంకటేష్‌, తులసీదాస్‌ పాల్గొన్నారు.

బడులలో రక్షాబంధన్‌ వేడుకలు



రాఖీలు కడుతున్న విద్యార్థినులు

మన్సూరాబాద్‌: రాజీవ్‌గాంధీనగర్‌ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో రాక్‌టౌన్‌ కాలనీ రెసిడెన్స్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో శనివారం రక్షాబంధన్‌ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరంగా రాఖీలు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, సంపత్‌కుమార్‌, సంజీవరెడ్డి, రామోజీరావు, సుదర్శన్‌చారి పాల్గొన్నారు.

వనస్థలిపురంలో..

వనస్థలిపురం: వనస్థలిపురంలోని నారాయణ పాఠశాలలో శనివారం రక్షాబంధన్‌ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. పాఠశాల ఏజీఎం హేమంబర్‌ రక్షాబంధన్‌ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రవిప్రసాద్‌, ప్రిన్సిపాల్‌ భవాని, కోఆర్డినేటర్‌ గాయత్రీదేవి, డీన్స్‌ చైతన్య, రామలింగం, వైస్‌ ప్రిన్సిపాల్‌ సుమారాణి, పాల్గొన్నారు.



నారాయణ పాఠశాలలో..

సింగరేణి గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి



వినతిపత్రం ఇస్తున్న అఖిల పక్షం నాయకులు

సైదాబాద్‌: వివిధ జిల్లాల నుంచి బతుకుదెరువు కోసం నగరానికి వలసొచ్చి 30 ఏళ్లుగా సింగరేణి కాలనీలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారందరికీ ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని శనివారం అఖిలపక్షం నాయకులు సైదాబాద్‌ మండల కార్యాలయంలో తహసీల్దార్‌ జయశ్రీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నగరంలోనే అతిపెద్ద మురికివాడల్లో ఒకటైన ఐఎస్‌సదన్‌ డివిజన్‌ పరిధిలోని సింగరేణి కాలనీలో అధికారులు మౌలిక వసతులు కల్పించాలన్నారు. సింగరేణి కాలనీలోని భూమిలో రౌద్రీ సొసైటీ వారి అక్రమ నిర్మాణాలను అధికారులు అడ్డుకోవాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో సీపీఐ, కాంగ్రెస్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు ఉన్నారు.

దర్శకుడు అమరేందర్‌కు స్వర్ణనంది అవార్డు



అవార్డు అందుకుంటున్న అమరేందర్‌

మలక్‌పేట: నటుడు, దర్శకుడు నల్ల అమరేందర్‌కు 'స్వర్ణనంది' అవార్డు దక్కింది. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శిఖరం ఆర్ట్‌ థియేటర్‌ సంస్థ వ్యవస్థాపకులు జి.కృష్ణ, బీజేపీ సీనియర్‌ నేత ప్రసాద్‌ వంశీ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. పలు నాటకాలు, టీవీ సీరియల్స్‌, సినిమాలకు దర్శకత్వం వహించారు. అంతేగాక ఫోర్త్‌ వాల్‌ థియేటర్‌ ఇనిస్టిట్యూట్‌ అండ్‌ ప్రొడక్షన్‌ హౌజ్‌ ద్వారా నటన, దర్శకత్వం, స్క్రిప్‌రైటింగ్‌, వంటి అంశాలలో శిక్షణ ఇస్తున్నారు. ఆయన ప్రతిభను గుర్తించి శిఖరం ఆర్ట్‌ థియేటర్‌ వారు అవార్డుతో సత్కరించారు.

కుర్మగూడలో కావడి యాత్ర



చంచల్‌గూడ: శ్రావణ మాసం పురస్కరించుకుని కుర్మగూడ డివిజన్‌లోని భవసార్‌ క్షత్రియ సమాజ్‌ కులస్తులు శనివారం కావడి యాత్ర నిర్వహించారు. ఉప్పరిగూడ నుంచి యాత్ర ప్రారంభించి కుర్మగూడ, భరత్‌నగర్‌, సైదాబాద్‌, పూలతోట, సాయిలాల్‌తోట మీదుగా స్థానికంగా ఉన్న కాశీ విశ్వనాథ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం శివలింగానికి అభిషేకం చేశారు.

IN THE COURT OF HONOURABLE II ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT L B NAGAR
O.S.NO. 533 OF 2024

Between:
Smt.Usha Digamber Naik & Others ..Plaintiffs
AND
The Thasildhar, Saroornagar Mandal & another ...Defendants
To
All Concern
Defendant No.2

NOTICE

Take notice that the above named Plaintiffs filed the above Suit for Declaration to declare them as legal heirs of deceased Digamber Naik against you and another before the above Honourable Court and the above case is posted to 30/08/2024 That if any person/s have any objections or claims make it convenient to appear before the above Honourable Court on 30/08/2024 at 10.30 AM either in person or through Advocate, otherwise, the matter will be decided in your absence.

// By order of the Court//
Sd/- P. SAI PRASAD RAO
G. RAJABHASKAR REDDY, Advocates
Mobile No.9848633990